విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 21, మార్చి 2025 — 8 పేజీలు

కలెక్టరేట్‌లో షీ బాక్స్ ప్రారంభం

విశాలాంధ్ర – చిత్తూరు: ఏపిజేఏసి అమరావతి, చిత్తూరు మహిళా విభాగం వారి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో మహిళా ఉద్యోగుల ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేయగా గురువారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మహిళా ఉద్యోగులకు ఏమైనా సమస్యలు ఉంటే పేపర్ల రాసి ఇందులో

2లో

సీఎం చంద్రబాబుకు ఘనస్వాగతం

విశాలాంధ్ర – తిరుపతి: సీఎం చంద్రబాబు గురువారం తిరుమల పర్యటనకు విచ్చేశారు. రాత్రి 10.16గంటలకు ఆయన రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు ఘన స్వాగతం పలికారు. సీఎం వెంట ఆయన తనయుడు (మంత్రి) లోకేష్ ఉన్నారు. సీఎంకు స్వాగతం పలికిన వారిలో జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, డీఐజీ షిమోషి బాచ్ పాయ్, కలెక్టర్ డాక్టర్: వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ మౌర్య, తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, నగిరి ఎమ్మెల్యేలు ఆరని శ్రీనివాసులు, పులివర్తి నాని, బొజ్జల సుదీర్ రెడ్డి, భాను ప్రకాష్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, శ్రీకాళహస్తి ఆర్‌డీవో భాను ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు. విమానాశ్రయం వెలుపల కార్యకర్తలు, ప్రజలు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి ఆప్యాయంగా పలకరిస్తూ అర్జీదారుల నుండి అర్జీలు తీసుకొన్నారు. అక్కడ నుంచి సీఎం చంద్రబాబు రోడ్డు మార్గాన తిరుమలకు బయల్దేరి వెళ్లారు.

తిరుమల చేరుకున్న సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్: సీఎం చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి, కుమారుడు మంత్రి నారా లోకేష్, కోడలు నారా బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్‌తో కలిసి తిరుమలకి చేరుకున్నారు. తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో రాత్రి బస చేస్తారు. నేడు తెల్లవారుజామున చంద్రబాబు ఆయన కుటుంబ సభ్యులు శ్రీవారి దర్శనం చేసుకుంటారు. మనవడు దేవాన్ష్ పుట్టినరోజు కావడం వల్ల ఒక్క రోజు తిరుమల శ్రీవారి భక్తుల భోజనానికి అయ్యే మొత్తం ఖర్చు 44లక్షల రూపాయలు టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్‌కు విరాళంగా అందించుచున్నారు. ఈ సందర్భంగా తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు అన్న ప్రసాదం వడ్డించనున్నారు.



స్వర్ణ ఆంధ్ర - 2047 విజన్

- పేదల జీవన నాణ్యతకు పి4 పాలసీ
- పి4పై అవగాహన కల్పించాలి
- తిరుపతిని సంపన్న, ఆరోగ్య, సంతోషకరమైన జిల్లాగా తీర్చిదిద్దాలి
- జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్: స్వర్ణ ఆంధ్ర ఏ2047 విజన్ లో భాగంగా పేదరికం లేని సమాజం లక్ష్యంగా ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల, భాగస్వామ్యంతో పి4 సర్వే ప్రక్రియను చేపట్టడం జరింగిందని, ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ డిఆర్ఓ నరసింహులు, సిపిఓ ప్రేమ్ చంద్‌తో కలిసి పి4 సర్వే విధానం పై చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర – 2047 విజన్‌లో భాగంగా పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడం, వారి జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో గల 20% మంది నిరుపేదలను గుర్తించి సంపన్న వర్గాలు, ప్రవాస ఆంధ్రుల ద్వారా వారికి విద్య, వైద్య, ఉపాధి అవకాశాలను కల్పించి తద్వారా పేదరికం దూరం చేయడమే పి 4 విధానం అని లక్ష్యమని తెలిపారు. జిల్లాను సంపన్న, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జిల్లాగా తీర్చిదిద్దుటకు 15% కంటే ఎక్కువ వృద్ధిరేటును సాధించాలని తెలిపారు. అత్యంత

2లో

సారా నిర్మూలనకు ప్రణాళికలు

- కఠిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశం
- ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం

విశాలాంధ్ర – చిత్తూరు: జిల్లాలో నాటుసాల తయారుచేసిన అమ్మిన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నవోదయం 2.0 ద్వారా నాటుసారాను పూర్తిగా నిర్మూలించడానికి ప్రణాళికలను సిద్ధం చేసిందని, ప్రభుత్వ సంకల్పం నెరవేర్చడంలో ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమా వేశ మందిరంలో నాటు సారా రహిత సమా జం దిశగా ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నవోదయం 2.0 కార్యక్రమం అమలు పై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి మణికంఠ చందోలుతో కలసి ఎక్సైజ్, పోలీస్, ఫారెస్ట్, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఎఫ్ఓ భరణి, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయ శేఖర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, తహశీల్దార్‌లు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాటు సారా తయారీ, అమ్మకం, రవాణా చట్టరీత్యా నేరమని, నాటుసారా వినియోగం వల్ల కలిగే అనార్థాల పై ప్రజలకు అవగాహన కల్పించి, తయారీదారులు,

2లో

స్వర్ణ ఆంధ్ర - 2047 విజన్

(మొదటి పేజీ తరువాయి) వెనుకబడ్డ 20 శాతం కుటుంబాలకు నైపుణ్య అవకాశాలు, ఉపాధి, విద్య మరియు వైద్య రంగంలో మౌలిక వసతులు కల్పించి జీవన ప్రమాణాలు కల్పించే దిశగా పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులు, సంపన్న వర్గాలు చేయూతనందించాలని కోరారు. పేదల అవసరాలను గుర్తించి వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల రూపకల్పనకు ఈ సర్వే దోహదపడుతుందని తెలిపారు. స్వర్ణాంధ్ర-2047 లో భాగంగా 10 మార్గదర్శక సూత్రాలు అయిన సున్నా పేదరికం, ఉపాధి, నైపుణ్యం మరియు మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, రైతులు అగ్రిటెక్, ఇంధనం ఆదా చేయడం, ఉత్పత్తి పరిపూర్ణత, స్వచ్ఛ ఆంధ్ర, అన్ని రంగాలలో డీప్ టెక్, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పన వంటి వాటి ద్వారా అన్ని రంగాలలో 15 శాతం వృద్ధి సాధనతో 2047 విజన్ లో అన్ని స్థాయిలలో జిల్లాను మొదటి స్థానంలో ఉండాలనే ఉద్దేశంతో ప్రతి సెక్టార్ పైన ఫోకస్ చేసి అభివృద్ధి సాధించే దిశగా కృషి చేయాలన్నారు. 10 మార్గదర్శక సూత్రాలలో పి4 పేదరిక నిర్మూలన మొదటి అంశం అని, జిల్లాలో అట్టడుగు స్థాయిన ఉన్న 20 శాతం మంది పేదలను గుర్తించడం ప్రతి ఇంటికి వెళ్లి సర్వే ద్వారా సేకరించిన డేటా ఆధారంగా అన్ని శాఖల సమన్వయంతో సమిష్టి భాగస్వామ్యంతో సమర్థమైన ప్రణాళికలను రూపొందించి అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారిని గుర్తించి, అర్హులైన వారికి శిక్షణ మరియు స్వయం ఉపాధి పెంపొందించే దిశగా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. సిపిఓ మాట్లాడుతూ పి4 సర్వే ప్రక్రియలో భాగంగా ప్రజలు తమ విలువైన అభిప్రాయాలను క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి http:// swarnadra.ap.gov.in/ p4 లింకు ద్వారా తెలియ చేయవచ్చని తెలిపారు. పి4 విధానం పైన వక్తలు తమ సూచనలు, అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ కి తెలియజేయగా అందరి సూచనలు సలహాల మేరకు పి-4 లక్ష్యాన్ని ముందుకు తీసుకొని అందరి సహకారం, భాగస్వామ్యం తో జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ ప్రేమ్ చంద్ జిల్లా అధికారులు, విద్యావేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో షీ బాక్స్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి) వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏ ఓ కులశేఖర్, ఏపిజేఏసి చిత్తూరు జిల్లా మహిళా విభాగం ప్రెసిడెంట్ జయంతి, జనరల్ సెక్రెటరీ లత, కొ ఛైర్మన్ శోభ, మెంబర్ సెక్రెటరీ లు సరిత, పుష్పలత, ఇతర మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించి అభివృద్ధి చెందాలి

-నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి

విశాలాంధ్ర-తిరుపతి: రామకుప్పం మండల పరిధిలోని రైతులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న వివిధ ఆధునిక సాంకేతిక వ్యవసాయ పరికరాలను పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని రైతులు అభివృద్ధి చెందాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ధ్యేయమని దీనిని రైతులు సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించి ముఖ్యమంత్రి కలలను మరింత ప్రోత్సాహం అందించి వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందాలని నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండల పరిధిలోని చాలా వరకు రైతులు ఉద్యాన పంటలపై ఆధారపడి జీవిస్తున్నారని ఇందుకు అవసరమైన ఆధునిక వ్యవసాయ పరికరాలను రాష్ట్ర ప్రభుత్వం ఐదు ఎకరాల కంటే తక్కువ సాగు భూమి ఉన్న చిన్న సన్నకారు రైతుకు 90 శాతం రాయితీ తో అంతకంటే ఎక్కువ భూమి ఉన్న రైతుకు 70 నుండి 50 శాతం రాయితీపై రైతులకు ప్రోత్సాహం అందిచి ఉద్యాన పంటలకు అవసరమైన ట్రాక్టర్లు వాటికి సంబంధించిన పవర్ ట్రిల్లర్ తదితరాలను రాయితీ పై అందిస్తారన్నారు. కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, సీతాపతి, చిన్నికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తులసీరాముకు పరామర్శ

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 16వ వార్డులో విధులు నిర్వహిస్తున్న కల్లూరు తులసీరామ్ సానిటరీ మేస్త్రి పై గుర్తు తెలియని దుండగులు కత్తితో దాడి చేయడం దుర్మార్గం. గురువారం ఉదయం ఏడు గంటల ప్రాంతంలో డిఆర్ మహల్ రోడ్డులో విధులు నిర్వహిస్తున్న తులసీరామ్ పై ఒక్కసారిగా నలుగురు దాడి చేశారు తలపై చేతులపై కత్తితో పొడవడంతో స్థానికుల సమాచారం మేరకు హాస్పిటల్ లో చేర్పడం జరిగింది. హాస్పిటల్లో ఉన్న కల్లూరు తులసీరామ్ సానిటరీ మేస్త్రిని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కే వేణుగోపాల్ సిఐటియు నేతలు టి సుబ్రహ్మణ్యం పి బుజ్జి పి చిన్న వెళ్లి రమాదేవి హాస్పిటల్ లో పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ ఈవో

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను టీటీడీ ఈవో జె.శ్యామలరావు అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి గురువారం పరిశీలించారు. ముందుగా పద్మావతి అతిథి గృహం వద్ద ముఖ్యమంత్రి కి చేసిన వసతి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం వైకుంఠ క్యూ కాంప్లెక్స్-1, శ్రీవారి ఆలయంలో చేసిన దర్శన ఏర్పాట్లను తనిఖీ చేశారు. తదనంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో ముఖ్యమంత్రి మరియు వారి కుటుంబ సభ్యులు చేసే అన్న ప్రసాద సేవకు సంబంధించి చేసిన ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు లోకనాథం, రాజేంద్ర, భాస్కర్, వీజీవో సురేంద్ర, డీఈ చంద్ర శేఖర్, ఆలయ పేష్కార్ రామకృష్ణ, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి శాస్త్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సారా నిర్మూలనకు ప్రణాళికలు

(మొదటి పేజీ తరువాయి) వినియోగదారులలో మార్పు తీసుకు రావలన్నారు. జిల్లాలో చిత్తూరు అర్బన్, రూరల్, కార్వేటినగరం, నగరి, పుంగనూరు, కుప్పం, పులిచెర్ల మండలా లలో 52 గ్రామాలలో నాటుసారా తయారీ, వినియోగం ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. నాటుసారా నిర్మూలనలో భాగంగా ఏ- కేటగిరీ కింద నాటు సారా తయారు చేసి ఇతర ప్రాంతాలలో అమ్మే 8 గ్రామాలను, బి- కేటగిరీ కింద సారా తయారు చేసి అదే ప్రదేశాలలో వినియోగించే 17 గ్రామాలను, సి కేటగిరీ కింద ఇతర గ్రామాల నుండి అక్రమ రవాణా చేసి అమ్మకం జరిపే 27 గ్రామాలుగా విభజించడం జరిగిందన్నారు. కేటగిరీ వారీగా ఉన్న గ్రామాలకు ఎక్సైజ్ అధికారులను నియమించి కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలన్నారు. నవోదయం 2.0 కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం దశల వారీగా నాటుసారా తయారీ, అమ్మకం, వినియోగంను పూర్తి నిర్మూలించడమే అని, ఇందులో భాగంగా నాటుసారా తయారీకి ప్రధాన ముడి సరుకుగా వాడే నల్లబెల్లం అమ్మకాలను నియంత్రించాలన్నారు. నాటు సారా తయారీదారులను గుర్తించి కళాజాతలు, గ్రామ సభలు, గోడపత్రికలు, కరపత్రాలు, స్వయం సహాయక సంఘాలు, ఎన్జీఓ ల ద్వారా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. నాటుసారా తయారీ, అమ్మకాలు జరిగే ప్రదేశాలలో సంబంధిత శాఖలు తనిఖీలు చేసి అవసరమైతే చట్ట రీత్యా క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించారు. వీఆర్ఓ, వీఆర్ఏ లు గ్రామాలలో నాటుసారా అక్రమ తయారీ, నిల్వ, అమ్మకం జరుగుతున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. సారా తయారు చేసే ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం, చట్టరీత్యా చర్యలు తీసుకోవడంలో పోలీస్ అధికారులు అదనపు బలగాలను సమకూర్చాలన్నారు. నిర్మానుష్యమైన అటవీ ప్రాంతాలలో కూడా సారా తయారీ చేసే అవకాశం ఉన్నందున అటవీ శాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. నాటుసారా తయారు చేసే వారికి ప్రత్యామ్నాయంగా జీవనోపాధులు కల్పించడానికి నైపుణ్యాభివృద్ధి పెంపుకు చర్యలు చేపట్టి, స్వయం ఉపాధి కింద అవసరమైన ఆర్థిక సహాయంను బ్యాంకర్లతో సమన్వయం చేసుకుని ఋణాలు అందించాలని డిఆర్డిఏ అధికారులను ఆదేశించారు. దీనితో పాటు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించి స్వయం ఉపాధి దిశగా వారి ఆలోచనలను మార్చాలని తెలిపారు. నాటుసారా తయారీ, రవాణా, వినియోగం పై సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 14405కు ఫోన్ చేసి తెలపాలని ప్రజలను కోరారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ నాటుసారా తయారీ, అమ్మకం, రవాణా పై సంబంధిత శాఖలతో కలసి పోలీస్ యంత్రాంగం పని చేస్తుందని తెలిపారు. చట్ట రీత్యా నేరమైన నాటుసారా తయారీ, అమ్మకాలు, తదితరాల కారణాల వలన పట్టుబడితే జరిమానాలు విధించడం జరుగుతుందని, తరచూ ఇటువంటి చర్యలకు పాల్పడితే పిడి యాక్ట్ కింద కేసులు బుక్ చేస్తామన్నారు.

Protium

ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్

(పూర్వం గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్‌గా తెలిసినది)
రిజిస్టర్డ్ ఆఫీస్: నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి) బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ది వెస్ట్రన్ ఎక్స్‌ప్రెస్ హైవే మీదుగా, కమా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గొరెగావ్ (ఇ), ముంబై, మహారాష్ట్ర-400063

స్థిర ఆస్తుల విక్రయానికి అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం నోటీసు. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తులను ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి (ఇకమీదట ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్ అని చదువుకునేది) లాంఛనంగా స్వాధీనంలోకి తీసుకోవడమైనదని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు(లు)కు నోటీసు ఇవ్వడమైనది. సదరు హామీగా పెట్టబడిన ఆస్తులను "ఎచ్చట ఉన్నది ఉన్నట్లు", "ఏముంటే అది" మరియు "అచ్చట ఉన్నది ఏమైనా" ప్రాతిపదికపై ఇ-వేలం ద్వారా విక్రయించబడునని తెలియజేయడమైనది. మేము వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించెదమని సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

1. రుణఖాతా సంఖ్య 2.రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు, 3. తనఖాదారులు	4. డిమాండ్ నోటీసు తేదీ 5. సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం బకాయి 6.లాంఛనప్రాయ స్వాధీనత తేదీ 7. జనవరి 08, 2025 నాటికి బకాయి మొత్తం	8.ఆస్తి/ఆస్తుల యొక్క వివరాలు	9. రిజర్వు ధర 10. ధరావత్తు సొమ్ము డిపాజిట్ 11. బిడ్ పెంపుదల మొత్తం (రూ.లలో)	12. ఇ-వేలం తేదీ మరియు సమయం 13. ఇఎండి సమర్పణకు చివరి తేదీ 14. ఆస్తి తనిఖీ తేదీ
1.GS090EEL1497391 2.(ఎ) విజయ డాక్యుమెంట్ రైటర్ (బి) గుంటి విజయ కుమార్‌నాయుడు (సి)పద్మావతి గుంటి అందరి చిరునామా: షాప్ నెం.02, పాత ఆయుర్వేదిక్ హాస్పిటల్, సబ్ రిజిస్టర్, తిరుపతి, ఆంధ్ర ప్రదేశ్-517501 ఇంకా సర్వే నెం. 359, పాత డి. నెం. 4-1-176బి, ప్రస్తుతం డి. నం. 4-1-176/సి, రెవెన్యూ వార్డ్ నం.4, సౌరాష్ట్ర నగర్ & పట్నూలువీధి, తిరుపతి పట్టణం, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి ఉప జిల్లా, చిత్తూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ వద్ద కూడా.	4. తేదీ: 28 డిసెంబరు, 2023 5. ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల చట్టబద్ధమైన వ్యవధిలోగా చెల్లింపు పరిపూర్ణమయ్యేవరకు మా నోటీసులో డిమాండ్‌చేసినట్లుగా ఇతర చార్జీలతో డిసెంబరు 27, 2023 నుండి 18% భవిష్యత్తు వడ్డీతో డిసెంబరు 26, 2023 నాటికి రూ.23,75,944.08/- (ఇరవైమూడు లక్షల డెబ్బైఐదు వేల తొమ్మిదివందల నలభైనాలుగు రూపాయల ఎనిమిది పైసలు మాత్రమే) 6. 12-మార్చి-2024 7. 19 మార్చి, 2025 నాటికి రూ.2815820.62/- (ఇరవై ఎనిమిది లక్షల పదిహేను వేల ఎనిమిది వందల ఇరవై రూపాయల అరవైరెండు పైసలు మాత్రమే)	8.సర్వే నెం. 359, పాత డి. నెం. 4-1-176 బి, ప్రస్తుత డి.నం. 4-1-176/సి, రెవెన్యూ వార్డ్ నెం. 4, సౌరాష్ట్ర నగర్ & పట్నూలు వీధి, తిరుపతి టౌన్, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి ఉప జిల్లా, చిత్తూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్. సరిహద్దులు: తూర్పు: రాజు వీధి, దక్షిణం: కె.మునికృష్ణయ్య ఇల్లు, తూర్పు: కె.మునికృష్ణయ్య ఇల్లు, పడమర: శెట్టి వెంకట్రాయులు ఇల్లు	9. రూ. 2425500/- (ఇరవైనాలుగు లక్షల ఇరవై ఐదువేల ఐదువందల రూపాయలు మాత్రమే) 10. రూ.242550/- (రెండు లక్షల నలభైరెండు వేల ఐదువందల యాభై రూపాయలు మాత్రమే) 11. (బిడ్ పెంపుదల విలువ: రూ.5,000/-)	12. 04-ఏప్రిల్-25, ఉ.11:00 నుండి మ.2:00 గం. (ప్రతిసారి ఐదు నిమిషాల అపరిమిత పొడిగింపుతో) 13. 03-ఏప్రిల్-25, సా.5:00 గం.వరకు. 14. 29 మార్చి-25, ఉ.11:00 గం. నుంచి సా.5:00 గం. వరకు.

1. వివరాల కొరకు వెబ్‌సైట్ https://bankauctions.in/ & https://protium.co.in లను సందర్శించవలసిందిగా ఆసక్తిగల వ్యక్తులు/ బిడ్డర్లను కోరడమైనది. ఇ-వేలం వివరాలు, సహాయం, ప్రక్రియ మరియు ఆన్‌లైన్ పై శిక్షణ కొరకు దయచేసి ఔత్సాహిక బిడ్డర్లు శ్రీ నితేశ్ డి. పవార్ సంప్రదించు నం: 8142000725/ 8142000066. email id : nitesh@bankauctions.in/ info@bankauctions.in మరియు ఎం. దినేష్ ను email id : dinesh@bankauctions.in దయచేసి సంప్రదించగలరు.

• ఇ-వేలంలో పాల్గొనేందుకు నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం దయచేసి https://bankauctions.in & https://protium.co.in ని సందర్శించండి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6) & నిబంధన 9(1) కింద ఇది చట్టబద్ధ 15 రోజుల విక్రయ నోటీసు కూడా.

తేదీ: 21-03-2025, ప్రదేశము: చిత్తూరు, ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి, ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్

మద్యం దుకాణాల వద్ద మద్యం సేవించడాన్ని అరికట్టాలి

- సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తడ శ్రీకాళహస్తి రోడ్ లో ఉన్న మద్యం షాపుల వద్ద అనధికారికంగా ఏర్పాటుచేసిన మద్యం బార్లను తొలగించి అక్కడ మందుబాబులు మద్యం సేవించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తూ గురువారం సూళ్లూరుపేటలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కార్యాలయంలోని ఎస్సై సురేష్ బాబు కి సిపిఐ పార్టీ నాయకత్వం ఓ వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం కార్యదర్శి సి. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, తడ శ్రీకాళహస్తి రోడ్డు లో నెలకొల్పబడి ఉన్న మద్యం దుకాణాల వద్ద అనధికారికంగా ఏర్పాటు చేసిన స్థావరాలో మద్యం సేవించిన మందు బాబులు అక్కడ తగాదా పడుతూ ఆ చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలకు శాంతి భద్రత లేకుండా చేస్తున్నారని, అక్కడ మద్యం సేవించి తమ వాహనాలపై ప్రయాణిస్తూ ప్రమాద బారిన పడడమే కాకుండా, పోలీసుల తనిఖీల్లో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పాలవుతున్నారని ఆయన తెలిపారు. కనుక సంబంధిత శాఖ అధికారులు తనిఖీలు చేపట్టి మద్యం దుకాణాల వద్ద అనధికారికంగా ఏర్పాటు చేసి ఉన్న బార్లను తొలగించాలని, అదేవిధంగా మండల వ్యాప్తంగా 24 గంటలు అందుబాటులో ఉన్న బెల్టు మద్యం దుకాణం తొలగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఇ.నాగేంద్రబాబు, పట్టణ సహాయ కార్యదర్శి సిహెచ్. బాలు, భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆట వస్తువులను అందించండి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరుపట్టణ ప్రజలందరూ తమ నివాసాలలో నిరుపయోగంగా ఉన్న ఆట వస్తువులను అందు బాటులో ఉన్న అంగన్వాడి పాఠశాలలకు అందిస్తే అక్కడ చదివే పిల్లలకు ఉపయోగపడతాయని గూడూరు ఆంధ్ర మహిళా మండలి ఇన్నర్ వీల్ క్లబ్ గౌరవాధ్యక్షురాలు డాక్టర్ రోహిణి పేర్కొన్నారు. లాఫింగ్ డే సందర్భంగా గూడూరు పట్టణంలోని తూర్పు వీధిలో ఉన్న అంగన్వాడి పాఠశాలకు ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పిల్లలకు ఆట వస్తువులను అందించారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి మాట్లాడుతూ అంగన్వాడి పాఠశాలలో పేద పిల్లలు చదువుతూ ఉంటారని తమ నివాసాల్లో నిరుపయోగంగా ఉన్న బొమ్మలు వారికి ఇస్తే ఉపయోగ పడతాయని సూచించారు. విద్యతోపాటు ఆటలు కూడా ముఖ్యమని ఆటలు ఆడడం వల్ల మానసిక శారీరక ఉల్లాసం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తనూజ, అర్బన్ సిడిపిఓ మెహబూబీ, జీవని తదితరులు పాల్గొన్నారు.

పఠాన్ ఫరీద్‌కు సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వైసీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన పఠాన్ ఫరీద్ ఖాన్ ను గురువారం జనార్దన్ రావు జె.పవార్ సన్మానించారు. పఠాన్ ఫరీద్ కు దుశ్శాలువ కప్పి అభినందించారు. ఈ సందర్భంగా జనార్దన్ రావు జె. పవార్ మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధికి కృషి చేయాలని, వారి జీవన విధానంలో మార్పులు తేవడానికి పనిచేయాలన్నారు. కోరారు. ఇక పఠాన్ ఫరీద్ మాట్లాడుతూ... పీవీఆర్ కుటుంబం ఎల్లప్పుడూ మైనారిటీ సోదరులు అభివృద్ధి కోరుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో రత్నం రెడ్డి, సిద్ధార్థ్ జె.పవార్ పాల్గొన్నారు.

అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల అంగన్వాడీ కార్యకర్త లకు బుధవారం నుండి మూడు రోజులు సిడిపిఓ అరుణ శ్రీ ఆధ్వర్యంలో పోషణ్ బి పడాయి బి అనే విషయంపై శిక్షణ కార్యక్రమం లక్కనపల్లి పంచాయితీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉదయం 11 గంటలకు ప్రారంభమైనది. ఈ శిక్షణా శిబిరానికి మండలంలోని అన్ని పంచాయతీల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది. ఈ శిక్షణా శిబిరంలో ముఖ్యంగా శిశు పోషణ మరియు వారికి బోధించవలసిన విద్యా విధానాల గురించి, ఆదర్శల నవచేతన పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సిడిపిఓ అరుణ శ్రీ తెలిపారు. శిక్షణ కే.ఆర్.సి లుగా సూపర్వైజర్లు కే.రమాదేవి వి.సుజాత పి.రాధ, మాధవి లతలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-కార్వేటి నగరం: కార్వేటి నగరంలోని అమ్మ గారి తోట వద్ద పుత్తూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు చిత్తూరు నుండి పుత్తూరు కి వెళుతుండగా గురువారం మార్గమధ్యంలో ముందు భాగం టైర్ పగిలిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఆర్టీసీ డ్రైవర్ చాకచక్యంగా రోడ్డుకి సైడ్ బాగాన నిలిపివేశారు. దీంతో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

బాల్యం నుంచే సేవాగుణం అలవరచుకోండి

- డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు

విశాలాంధ్ర-తొట్టంబేడు: బాల్యం నుంచే సేవాగుణం అలవరచుకోవాలని ప్రముఖ సంఘ సేవకులు, శ్రీకాళహస్తి ఫ్రెండ్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వర బాబు సూచించారు. వేసవి నేపథ్యంలో తొట్టంబేడు మండల పరిధిలోని బసవయ్యపాళెం ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడీ కేంద్రం, భవిత కేంద్రంలో 65మంది, రామచంద్రాపురం పాఠశాలలో 85మంది, అంగన్ వాడీ కేంద్రంలో 20మంది పిల్లలకు గురువారం ఆయన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, గుడ్ డే బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ... ఈ వేసవిలో ఎండతీవ్రత చాలా ఎక్కువగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వైద్యుల సలహా మేరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని నిర్ణయించానని ఆయన చెప్పారు. ఇందులో భాగంగా ఇప్పటికే శ్రీకాళహస్తి మండలంలో ఈ కార్యక్రమం పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం తొట్టంబేడు మండలంలోని విద్యార్థులకు ఓఆర్ఎస్, గుడ్ డే బిస్కెట్లు పంపిణీ చేస్తున్నామని కోటేశ్వరబాబు చెప్పారు. ఇక బడి పిల్లలు ఎండ సమయంలో బయట రాకుండా ఆరోగ్యం కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పట్టణంలోని బనిగి సాహెబ్ పేటలో ఉన్న మహాత్మ జ్యోతి బా పూలే బీసీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల నందు 2025-26 విద్య సంవత్సరానికి గాను 5వ తరగతి (ఇంగ్లీష్ మీడియం) ప్రవేశానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈ.బి.సి అర్హత గల బాలికల నుండి దరఖాస్తులు కోరడమైనది. ఈనెల 25వ తేదీ దరఖాస్తులకు చివరి తేది అని కలశాల ప్రిన్సిపాల్ పత్రిక ప్రకటనలో తెలిపారు.

ఊరందూరులో వనరాజా కోళ్ల పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం తిరుపతి ఆధ్వర్యంలో అఖిల భారత సమన్వయ కోళ్ల పరిశోధన ప్రాజెక్టు లో భాగంగా రెండవ దశలో ఊరందూరు దళితవాడలో గురువారం 32 మందికి ఒక్కొక్కరికి 8 వనరాజా కోళ్లు, దాణా, మందులు, నీటి తొట్టె, పంజరంను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డీన్ డాక్టర్ వీరబ్రహ్మయ్య మాట్లాడుతూ... పరిశోధన ఫలాలు రైతుల వద్దకు చేర్చడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పెరటి కోళ్ల పెంపకం ద్వారా తక్కువ ఖర్చుతో జీవనోపాధి, పోషకాహారం లభ్యమవుతుందన్నారు. ఇక తిరుపతి పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్య మాట్లాడుతూ... వనరాజా కోళ్లు అధిక వ్యాధి నిరోధక శక్తిని కలిగి ఉంటాయన్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ను తట్టుకునే శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. కోళ్ల శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ షకీలా మాట్లాడుతూ... ఆర్థిక లాభాల కొరకు కోడి పెట్టలను ఒకటిన్నర సంవత్సరం, కోడిపుంజులను 14 లేదా 16 వారాల వయస్సు వచ్చే వరకు పెంచాలన్నారు. ఒక కోడి పెట్ట నుంచి ఒక సంవత్సరంలో 160 గుడ్లు లభ్యమవుతాయన్నారు. ప్రొఫెసర్ రాంబాబు నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్వీ శ్రీకాంత్ బాబు, ఊరందూరు డాక్టర్ ఊహ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

రంజాన్ వేడుకలకు ఈదులగుంట ఈద్గా ముస్తాబు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రంజాన్ వేడుకలకు శ్రీకాళహస్తి పట్టణ శివారు లో గల ఈదులగుంట ఈద్గా ముస్తాబవుతోంది. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఈదులగుంట ఈద్గాను అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. రంజాన్ సమీపిస్తుండటంతో ఈదులగుంట ఈద్గాలో సుందరీకరణ పనులు ముమ్మరంగా చేస్తున్నారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఈద్గాలో సుందరీకరణ పనులు చేపట్టడంతో ముస్లింలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తండ్రికి మించిన తనయుడుగా ముస్లింలు కొనియాడుతున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నారు.

పారిశుద్ధ్య కార్మికుడి మృతికి నివాళి

విశాలాంధ-చిత్తూరు: నగరపాలక సంస్థ పారిశుద్ధ్య విభాగంలో ఔట్ సోర్సింగ్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న వి. మోహన్ మృతికి నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డా. పి.లోకేష్‌లు నివాళులు అర్పించారు. మిట్టూరు మస్టర్‌లో విధులు నిర్వహించే మోహన్ అనారోగ్యంతో గురువారం ఉదయం మృతి చెందారు. కమిషనర్, ఎంహెచ్వో, శానిటరీ ఇన్స్పెక్టర్లు సంతపేటలోని మృతుడి నివాసానికి వెళ్లి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వం తరఫున మట్టి ఖర్చుల కింద రూ.15వేలు కుటుంబ సభ్యులకు అందించారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాల ఆదుకుంటామని చెప్పారు. నగరపాలక అధికారులు, కార్మికులు మృతుడికి నివాళులర్పించారు.

పొగాకు వినియోగంతో క్యాన్సర్ ముప్పు

విశాలాంధ్ర-తిరుపతి: పొగాకు ఉత్పత్తులను వినియోగించే వారికి నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ ముప్పు పొంచి ఉందని బాలిరెడ్డిపాళెం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ బి. రంగదీప్తి తెలిపారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం బాలిరెడ్డిపాళెం పిహెచ్ సి పరిధిలోని కొండూరు, జెకె పాళెం గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. కాగా, బాలిరెడ్డిపాళెం పిహెచ్ సిలో మార్చి 21న కల్లూరు, నెల్లిపూడి, మార్చి 24న వాకాడు–1, వాకాడు–2లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్యభాను, డాక్టర్ పద్మావతి, సర్పంచులు రామయ్య, పుల్లమ్మ, పంచాయతీ కార్యదర్శి శివకుమారి, స్థానిక నాయకులు డి.మధురెడ్డి, పి.పురుషోత్తం రెడ్డి, టి.వెంకటకృష్ణారెడ్డి, కె.విశ్వనాథ్, హెల్త్ విజిటర్ సరోజనమ్మ, ఎంఎల్ హెచ్ పిలు హేమలత, ప్రతిమ, ఏఎన్ఎంలు మస్తానమ్మ, విజయభారతి, ఈశ్వరమ్మ స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా డేగ రవిరాఘవేంద్ర జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యునైటెడ్ ఫోరం అధ్యక్షులు డేగ రవి రాఘవేంద్ర పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గజ మాలతో సత్కరించి, కేకును కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కృషి చేస్తున్న వ్యక్తి డేగ రవి రాఘ వేంద్ర అని కొనియాడారు. ఆయన భవిష్యత్ లో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు వేగూరు విజయ్ కుమార్, పెంచలయ్య, సాంబమ్మ, నాసిన భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచందనం కేసులో శిక్షలు ఖరారు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ఎర్రచందనం కేసులో చిన్నబాబుపై నమోదైన కేసును కోర్టు కొట్టివేసింది. అలాగే ఇదే కేసులో మరొక వ్యక్తి వెంకట సుబ్బయ్యకు ఏడాది జైలు శిక్షతోపాటు రూ.10 వేలు జరిమానాను కోర్టు విధించిందని. శ్రీకాళహస్తి రూరల్ సీఐ రవి నాయక్ తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్ నేరసంఖ్య 67/2016 వైడ్ స్పెషల్ ఆర్ఎస్ఎస్ ఎస్సీ నెంబర్.188/2022 అండర్ సెక్షన్స్ 307, 353, 379 ఐపిసి ఆర్/డబ్ల్యు 35 ఐపిసి, 20(i)(iii)(iv)(v) సెక్షన్ 29 (ii)(B) ఏపీ ఫారెస్ట్ యాక్ట్ - 1969 రూల్ 3 రెడ్ శాండిల్ వుడ్ పొసెసన్ రూల్ 1989 సెక్షన్ 51 వైల్డ్ ప్రొటెక్షన్ యాక్ట్, 55 (2) బయాలజికల్ డైవర్సిటీ యాక్ట్ -2002 కేసులో మొదటి ముద్దాయి ఎం చిన్నబాబు మీద నేరం రుజువు కానందున అతనిపై కేసు కొట్టి వేస్తూ జడ్జి తీర్పు ఇచ్చారు. అలాగే రెండో ముద్దాయి ఎల్లంపల్లి జయరామయ్య (55)పై నేరము రుజువైనందున ఒక సంవత్సరం కఠిన కారాగారశిక్ష, పదివేల రూపాయలు జరినామా విధించారు. జరినామ కట్టని పరిస్థితుల్లో మూడు నెలలు సాధారణ జైలు శిక్ష విధిస్తూ స్పెషల్ కోర్ట్ రెడ్ శాండిల్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి శుక్రవారం తీర్పు చెప్పారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న పింఛన్ల తనిఖీ

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో సామాజిక భద్రత పింఛన్ల తనిఖీ కొనసాగుతోంది. ఇందులో భాగంగా ప్రతిభవంతుల పింఛన్లను వైద్యులు పరిశీలిస్తున్నారు. స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో పింఛన్ల తనిఖీ చేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల అభివృద్ధి సలహా సొసైటీ సభ్యులు హేమభూషణ్ పర్యవేక్షణలో తిరుపతి రుయా ఆసుపత్రి వైద్యులు జగదీష్ పింఛన్ల తనిఖీ చేపట్టారు.రోజుకు 50 కేసులను పరిశీలించి ప్రతిభవంతుల అంగవైకల్యాసాతాన్ని నమోదు చేయడం జరుగుతుంది. అర్హత లేని వారికి కూడా పింఛన్ సొమ్ము అందుతున్నట్లు ఆరోపణలు రావడంతో ప్రభుత్వం దీనిపై తనిఖీ చేపట్టింది. ఇప్పటికే మండలంలో పెరాలసిస్, డయాలసిస్కు సంబంధించి లబ్ధిదారులకు అందుతున్న పింఛన్ తనిఖీ పూర్తయ్యాయి. ఇప్పటివరకు మండలంలో 712 మంచి లబ్ధిదారులు అంగవికలాంగుల పింఛన్ల సొమ్మును అందుకుంటున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ పేర్కొన్నారు.ఇందులో ఇప్పటివరకు సంబంధించి 505 మంది లబ్ధిదారుల తనిఖీ పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ మణికంత, వెల్ఫేర్ అసిస్టెంట్ హేమలత తదితరులు ఉన్నారు.

రంజాన్‌కు ఈద్గా ముస్తాబు

ముమ్మరంగా సాగుతున్న పనులు

అభివృద్ధిపై ఎమ్మెల్యే బొజ్జల ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని ఈదులగుంట ఈద్గా రంజాన్ పర్వదినానికి ముస్తాబవుతోంది. ఈద్గా కమిటీ సలహాలు, సూచనలతో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది కలుగకుండా సుందరీకరణ పనులకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఈద్గా ప్రాంతమంతా చదును చేసే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పండుగ రోజు ముస్లిం సోదరులు సామూహికంగా ప్రార్ధనలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీ మేరకు ఇటీవల అసెంబ్లీ వేదికగా శ్రీకాళహస్తిలోని ఈద్గాలు, దర్గాలు, షాదీఖానాలు, బరైల్‌గౌండ్ల దుస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే ఈదులగుంట ఈద్గా పరిశీలన సమయంలో అభివృద్ధికి హామీ ఇచ్చారు. ఆ మేరకు నెలకొన్న సమస్యల పరిష్కారం..సంక్షేమం కోసం అసెంబ్లీలో ప్రస్తావించారు. ఇప్పుడు రానున్న రంజాన్ పర్వదినం నాటికి ముస్లిం సోదరుల పవిత్ర ప్రార్ధనలకు ఎటువంటి అసౌకర్యం ఉండకూడదనే సంకల్పంతో కమిటీ సలహాలు, సూచనలతో సాంప్రదాయంగా ఈద్గా అభివృద్ధి పనులను చేపట్టారు. ఇప్పుడీ పనులు శరవంగా సాగుతున్నాయి. తొలివిడతగా ముళ్ళపొదలు, పిచ్చిమొక్కలు పెరిగిపోయి గుంతలు మిట్టలుగా మారిన ఈద్గా పరిసరాలను పరిశుభ్రం చేస్తున్నారు. రంజాన్ పర్వదినం నాటికి దశలవారీగా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసుకుని అవసరమైన సదుపాయాలతో ఈద్గా సుందరకంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ పనులు చేస్తున్నారు. రెండుమూడు రోజుల్లో ఇక్కడ చేపట్టిన పనుల పరిశీలనకు ఎమ్మెల్యే రానున్నట్లు టీడీపీ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉంటే.. ఈదులగుంట ఈద్గా సుందరీకరణకు సాగుతున్న పనులతో ముస్లిం సోదరులు, సోదరీమణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. నాడు ఈదులగుంట ఈద్గాకు స్వర్గీయ మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి స్థలం కేటాయిస్తే నేడు ఆయన తనయుడు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సకల సౌకర్యాల కల్పించడానికి సుందరీకరణకు శ్రీకారం చుట్టడం పట్ల తమ కృతజ్ఞతలను తెలియజేస్తున్నారు.

మహిళలు అవని డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

చంద్రగిరి డిసిసి బ్యాంక్ మేనేజర్ కె.సంకీర్తనశ్రీ

విశాలాంధ్ర-చంద్రగిరి: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కొత్తగా తీసుకొచ్చిన అవని డిపాజిట్ పథకం మహిళలకు ఒక వరమని తిరుపతి జిల్లా, చంద్రగిరి డిసిసి బ్యాంక్ మేనేజర్ సంకీర్తనశ్రీ అన్నారు. గురువారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ అవని డిపాజిట్ పథకం కేవలం మహిళలకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఈ పథకంలో డిపాజిట్ చేసుకున్న వారికి డిసిసిబి అత్యధికంగా 8.30 శాతం బ్యాంకు వడ్డీ చెల్లిస్తుందన్నారు. అదే సీనియర్ సిటిజన్ మహిళలకు అయితే 8.40 శాతం వడ్డీ వస్తుంది అన్నారు. అవని డిపాజిట్ పథకం కాలపరిమితి 333 రోజులుగా బ్యాంకు యాజమాన్యం నిర్ణయించిందని పథకంలో కనిష్ట డిపాజిట్ 10,000 నుంచి స్వీకరిస్తామని ఆమె తెలిపారు. తమ బ్యాంకులో అవని డిపాజిట్ పథకంలో డిపాజిట్ సొమ్ముకు డిసిసిబి ఇన్సూరెన్స్ రక్షణ కూడా కల్పిస్తుందన్నారు. డిపాజిట్ స్వీకరణ మార్చి 7వ తేదీ నుంచి ప్రారంభమైందని పథకానికి 2025 మార్చి 31 తుది గడువు అని ఆమె వివరించారు. ఈ పథకంలో డిపాజిట్ చేసి అత్యధిక వడ్డీని కోరారు. అవని డిపాజిట్ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

రైలు ఢీ కొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-గూడూరు: రైలు ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన గూడూరు రైల్వే స్టేషన్ సమీపంలోని ఉత్తరం వైపు డౌన్ లైన్ వద్ద చోటు చేసు కుంది. గూడూరు రైల్వే పోలీసు ల కథనం మేరకు మృతుడు గూడూరు రెండో పట్టణానికి చెందిన యన మల బాలకృష్ణ (40) గా గుర్తించామన్నారు. రైలు పట్టాలు దాటే సమయంలో రైలు ఢీకొనడంతో మృతి చెందాడు అన్నారు. ఇతను గూడూరు రైల్వేలో కీ మెన్ గా విధులు నిర్వహిస్తున్నారు అన్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మన్నారు.

రేపు డిఆర్‌డబ్ల్యు కళశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర-గూడూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, సీడ్ఆఫ్ మరియు డిఆర్‌డిఏ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 22న గూడూరు పట్టణంలోని డిఆర్‌డబ్ల్యు కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి లోకనాథం, కళశాల ప్రిన్సిపాల్ హనుమంతరావులు పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలైన గ్రీన్ టెక్ , అల్ట్రా మెరైన్ పిగ్ మెంట్స్, మొదలగు కంపెనీలలో ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును అన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమా, ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించిన యువతీ యువకులు అర్హులు అని పేర్కొన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు ఆధార్ కార్డు జిరాక్స్, విద్యార్హత సంబంధించిన సర్టిఫికెట్స్ జిరాక్స్, బయోడేటా ఫామ్‌తో పాటు క్రింద ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింక్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకొని కచ్చితంగా అడ్మిట్ కార్డుతో జాబ్ మేళాకు హాజరు కావలెను అని ఆర్ లోకనాథం, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి తిరుపతి జిల్లా డిఆర్‌డబ్ల్యు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు ప్రకటనలో తెలియజేశారు. రిజిస్ట్రేషన్ లింకు: https://naipunyam.ap.gov.in/ లో వివరాలు నమోదు చేసుకొని, అడ్మిట్ కార్డుతో రావలెను అన్నారు. మరిన్ని వివరములకు 9700561225 మొబైల్ నెంబర్లను సంప్రదించగలరు అని పేర్కొన్నారు.

అభివృద్ధి ప్రజా శ్రేయస్సు దిశగా కూటమి ప్రభుత్వం

నగర కార్పొరేటర్ అన్నా అనిత

విశాలాంధ్ర-తిరుపతి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు అభివృద్ధి దిశగా పాలన సాగిస్తోందని, భవిష్యత్తులో దశలవారీగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టేసిందని వాటన్నిటిని ఏక వర్క్ చేసుకొని త్వరలో ఎన్నికలలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం తప్పక అమలు చేస్తుందని నగర కార్పొరేటర్ అన్నా అనిత తెలిపారు. గురువారం ఉదయం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. అవినీ రెడ్డి బూతులు మాట్లాడడం మానుకోవాలని, మహిళలకు ఫ్రీ బస్సులు అమలు త్వరలోనే ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆమె తెలిపారు. జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆకేపాటి సుభాషిని మాట్లాడుతూ అభినయ రెడ్డి అమూల్ బేబీ తరహాలో చిల్లర చేస్తున్నాడని, రాజకీయాలలో నీతి నిజాయితీలు ఉండాలని మహిళలు కూడా నేడు వైఎస్ఆర్సిపి పార్టీలో కనిపించడం లేదన్నారు. తిరుపతి పరిధిలో 63 వేల మెజార్టీతో బుద్ధి చెప్పిన ఇంకా కనువిప్పు కాకపోవడం విప్పు కలిగిస్తుంది అన్నారు. ఒక ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి ఇలా రోడ్డుపైకి ఎక్కి చిల్లర చేయడం ఏమిటి అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ఫ్రీ బస్సులు ప్రవేశపెట్టగానే ముఖ్యమంత్రితో చెప్పి మొదటి టికెట్ ఇస్తామని ఆమె ఎద్దేవా చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కూటమి పార్టీల నాయకురాళ్ళు పాల్గొన్నారు.

సిబ్బందికి మెడికల్ కిట్లు పంపిణీ చేసిన టాస్క్ ఫోర్స్ హెడ్

ఫస్ట్ ఎయిడ్, మెడిసిన్ కిట్లు టాబ్లెట్లు, ఓఆర్ ఎస్, మోకాలి క్యాప్, బెల్టులతో కూడుకున్న కిట్లు అందజేత

విశాలాంధ్ర-తిరుపతి: ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు గురువారం టాస్క్ ఫోర్స్ సిబ్బందికి మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. అడవుల్లో కూంబింగ్‌కు వెళ్లే సిబ్బంది జంతువులు, రాళ్లు లాంటి వాటివల్ల గాయాలకు లోనవుతూ ఉంటారు. కొన్ని ప్రాంతాల్లో జారిపడటం వల్ల కండరాలు, ఎముకలకు గాయాలవుతుంటాయి. వారి కోసం ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్ తో పాటు మెడికల్ కిట్లను తెప్పించారు. వాటిని ఎల్.సుబ్బారాయుడు సిబ్బందికి పంపిణీ చేశారు. టాబ్లెట్ లు, పెయిన్ జెల్ లాంటివి అందజేశారు. వాటిలో ఓఆరెస్, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, మోకాలి కేప్‌లు, బెల్టులు, పెయిన్ జెల్ లు, సర్జికల్ డ్రెస్సింగ్ బ్యాండేజీలతో పాటు 15 రకాల మెడిసన్లను అందజేశారు. తరువాత ఆయన సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్, డిఎస్పీలు జె.బాలిరెడ్డి, వీ. శ్రీనివాసులు రెడ్డి, ఎండీ షరీఫ్, ఆర్ఐ సాయి గిరిధర్, సీఐ సురేష్ కుమార్, ఎస్ఐ రఫీ, ఏసీఎఫ్ జె.శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ మురళీకృష్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

దళితులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి: సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: అర్హులైన దళితులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట గురువారం తొమ్మిదోవ రోజు బిక్షాటనతో అధికారుల చుట్టూ తిరిగారు. సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి శ్రీకాళహస్తి సీపీఐ నియోజకవర్గ కమిటీ, జై భీమ్ ఆర్మీ నాయకులు దళితులకు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వక్తులు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా చంద్రబాబునాయుడు మేము అధికారంలోకి వస్తే పల్లెల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు అర్హులైన నిరుపేదలందరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామంటూ హామీ ఇవ్వడం జరిగిందన్నారు. హామీలో భాగంగా మండలంలోని కనమనంబేడు దళితులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే దళితుడైయినప్పటికీ గత తొమ్మిది రోజులుగా దళితులు నిరసన కార్యక్రమాలు చేపడుతుంటే ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం పై సిపిఐ పార్టీ నాయకులు దళిత సంఘాల నాయకులు మండిపడ్డారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ఈ సమస్య పైన స్పందించి భూ కబ్జాదారుల చేతుల్లో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని దళితులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వామపక్ష పార్టీలు దళిత సంఘాలు ను కలుపుకొని పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్, శ్రీకాళహస్తి పట్టణ కార్యదర్శి రొద్ద గోపి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చారులత, కనమనంబేడు మహిళలు, భూ పోరాట కమిటీ సభ్యులు చింతపూడి రమణయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి ఇన్చార్జ్

విశాలాంధ్ర-పుంగనూరు: తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ మైనార్టీ ఉపాధ్యక్షులు సద్దాం హుస్సేన్ వారి తల్లిదండ్రులు గత కొద్దిరోజులు ముందట మరణించడంతో వారి వర్ధంతి వేడుకలు గురువారం రోజున ఉండడం తో సద్దాం హుస్సేన్ పిలుపుమేరకు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఈ కార్యక్రమానికి వచ్చి మరణించిన తల్లిదండ్రుల చిత్రపటాలకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకేసారి రెండు మూడు రోజుల కాల వ్యవస్థలో సద్దాం హుస్సేన్ తల్లిదండ్రులు మరణించడం చాలా బాధాకరమన్నారు. సద్దాం హుస్సేన్‌కు అల్లా ఆశీస్సులు నిండుగా ఉండి వారి కుటుంబ సభ్యులంతా సుఖ సంతోషాలతో జీవించాలని మనసారా కోరుకుంటున్నాను అన్నారు. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండ ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి చదల వెంకట్ రెడ్డి నాయకులు ఇబ్రహీం రాఘవ గంగాధర్ గంగులప్పా నాగరాజా సుబ్రమణి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాజనేని మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-చిల్లకూరు: మండే ఎండల్లో ప్రజల, అర్జీదారుల, ప్రయాణీకు ల, బాటసారుల దాహా ర్తిని తీర్చి ఎండవేడి నుంచి ఉపశమనం కలిగించేందుకు ప్రతి సంవత్సరము వేసవి కాలం ఆరంభంలో రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు మరియు నిర్వాహకులు రాజనేని శ్రీనివాసులునాయుడు తమ స్వంత నిధులతో ప్రారంభించి కొనసాగించే మజ్జిగ మరియు మంచినీటి చలివేంద్రంలు గురువారం అందుబాటులోకి వచ్చాయి. చిల్లకూరు పోలీసు స్టేషన్ చలివేంద్రం ఎస్ ఐ సురేష్ బాబు ప్రారంభించారు. మజ్జిగ ను గ్లాసులలో పంపిణీ చేశారు. రాజనేని ట్రస్టు సేవలను ప్రశంసించారు. రాజనేని శ్రీనివాసులునాయుడు చేస్తున్న సేవలు ఇలాగే కొనసాగాలాని ఆకాంక్షించారు. ట్రస్టు కార్యదర్శి రామానాయుడు మాట్లాడుతూ వరగలి అడ్డరోడ్డు, గూడూరు పట్టణంలో పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ మరియు రెండవ పట్టణంలో కోర్టు సెంటర్ లలో ప్రారంభించడం జరిగింది అని తెలిపారు. ట్రస్టు సభ్యులు బాబు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల్లో నాణ్యమైన సేవలు అందించాలి

-పద్మసునంద సీడీపీఓ

విశాలాంధ్ర-వెదురుకుప్పం: అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా లబ్ధిదారులకు నాణ్యమైన సేవలు అందించాలని కార్వేటినగరం ప్రాజెక్టు సీడీపీఓ పద్మసునంద పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపిడివో కార్యాలయం హాలులో అందరికి పోషణ భి పడాయి. బి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సేవలు క్షేత్ర స్థాయి నుంచి నాణ్యవంతంగా, మెరుగ్గా అందించడంలో అంగన్వాడీ కార్యకర్తలు ముందుండాలని అన్నారు. పోషణకు సంబంధించి ఎప్పటికప్పుడు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి మహేశ్వర్ రావు మాట్లాడుతూ 1975లో ఐసిడిఎస్ ప్రారంభం చేసినప్పటి నుంచి ఇప్పటివరకు ఏ విధంగా మార్పులు చోటుచేసుకున్నాయో, అలాగే ప్రీస్కూల్ విద్యా విధానం లో ఏ విధమైన అభివృద్ధి జరిగిందో వివరించారు. ప్రీస్కూల్ పిల్లలకు మరింత నాణ్యమైన బోధన చేయుటకు అవసరమగు శిక్షణను అందివ్వడం తద్వారా లబ్ధిదారులకు మేలుజరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైసర్ లు శకుంతల, భారతి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

మాలల సింహగర్జనను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ ఆర్ అశోక్ ఆధ్వర్యంలో తిరుపతిలో జరుగు మాలల సింహ గర్జన పోస్టర్లను గురువారం రోజున ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సినిమా గర్జనకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి మాలలు విద్యార్థులు మేధావులు ఉద్యోగస్తులు భారీగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరడం జరిగింది మాలల ఐక్యతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వినపడే వరకు చాటాలని కోరడం జరిగింది మనం కలిసికట్టుగా ఉండి మన సత్తా చాటుకుంటేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు ఉంచితేనే మనకు న్యాయం జరుగుతుందని ఆయన పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జేవి నాగరాజ కమ్మిరెడ్డి అంజి కృష్ణప్ప కుమార్ రవి మంజు శ్రీనివాసులు రెడ్డప్ప బాలు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్‌లో పలు కోర్సులకు ఎపిఇఎపి సెట్ 2025 ర్యాంకుల ద్వారానే అడ్మిషన్స్

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్ యూనివర్శిటీ) తిరుపతి నందు బి.యస్సీ (నర్సింగ్) బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ, బి.యస్సీ అలైడ్ హెల్త్ సైన్సెస్ (పారా మెడికల్) కోర్సులలో 2025-26 సంవత్సరానికి ఎ.పి.ఇఎపిసెట్-2025 ర్యాంకు ద్వారానే భర్తీ చేయబడును. పై కోర్సులకు ప్రవేశం పొందాలంటే ఖచ్చితంగా ఎ.పి.ఇఎపిసెట్-2025లో అర్హత పొంది ఉండాలి, లేనిచో పై స్విమ్స్‌లో పై కోర్సులకు ప్రవేశం పొందడానికి అనర్హులు. పై కోర్సులలో ప్రవేశం కోరుకొనే అభ్యర్థులందరూ ఎ.పి.ఇఎపిసెట్ -2025 పరీక్షకు హాజరు కాగలరు. ఎ.పి. ఇఎపిసెట్-2025 (AP EAPCET) ఫలితాలు ప్రకటించిన తరువాత స్విమ్స్ నుండి పత్రికా ప్రకటన ఇవ్వబడుతుంది మరియు స్విమ్స్ వెబ్సైట్ (https://svimstpt.ap.nic.in) ద్వారా కూడా తెలియజేయబడును. దరఖాస్తులు ఎ.పి. ఆన్లైన్ (AP Online) సెంటర్లలో లేక స్విమ్స్ వెబ్సైట్ ద్వారా స్వీకరించబడును.

రేషన్ షాపు ఏర్పాటు చేయాలని ధర్నా

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: పరిధిలో ఉండే తన పల్లి ఇందిరమ్మ ఇళ్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, రేషన్ షాపును ఏర్పాటు బియ్యం కార్డులతో వినూత్న నిరసనతో మరియు ఈరోజు తిరుపతి రూరల్ తాసిల్దార్ కార్యాలయం ముందర ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం రూరల్ తహసీల్దారుకి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎస్ జయచంద్ర, పి.సాయి లక్ష్మి, ఎం.నరేంద్ర మునిరాజ్ తదితరులు ప్రసంగించారు. వారు మాట్లాడుతూ తిరుపతి రూరల్ పరిధిలోతన పల్లి లో ఇందిరమ్మ లో అనేక సమస్యలు నెలకొన్ని ఉన్నాయి. ఆ సమస్యలు పరిష్కారం కాక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా ప్రభుత్వం నగరంలో ఇల్లు లేనటువంటి వాళ్ళందరికీ ఇందిరమ్మ ఇల్లు పేరుతో కాలనీ నిర్మించి, వారికి ఎటువంటి సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా గాలికి వదిలేసింది. దాదాపు 18 వందల ఇల్లు లో కాపురం ఉంటున్నారు. దాదాపు 800 ఇల్లలో కాపురం వుంటున్నారు. అదేవిధంగా రేషన్ షాపు లేకపోవడంతో చుట్టుపక్కల ఉన్న తనపల్లి తిరుచానూరు తిరుపతిలో అగ్రహారం ఇలాంటి ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకుంటు న్నారు. దీనివల్ల తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నది. అంగన్వాడి కేంద్రం లేకపోవడంతో తన పల్లి కెళ్ళిపిల్లలను వదలి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. గర్భనీలు వాళ్ళకి ఇయ్యాల్సిన గుడ్లు ఇలాంటి వస్తే కూడా ఆ ప్రాంతానికి వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేసిన బోర్లు రిపేర్లు రావడంతో దాన్ని పట్టించుకునే నాధుడే లేదు.. మంచినీరు లేకపోవడం వల్లన తీవ్రంగా అల్లాడిపోతున్నారు. కాబట్టి ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని ఈరోజు తాసిల్దార్ కార్యాలయం ముందర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో చిరంజీవి, యుగంధర్, మధు, గణేష్, శ్రీవాణి, రత్నమ్మ, లక్ష్మి అమరావతి, జ్యోతి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీ రుణాలు

పులివర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర-పాకాల: రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభివృద్ధికై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ రుణాలు అందిస్తున్నాయని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పేర్కొన్నారు. గురువారం పాకాల మండలం దామలచెరువు పంచాయతీలోని దామలచెరువు షాదిమహల్, భారతంమిట్ట, బాలిరెడ్డిగారిపల్లిలో మహిళలతో పులివర్తి సుధా రెడ్డి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు కేవలం డ్వాక్రా రుణాలను మాత్రమే సద్వినియోగం చేసుకుంటున్నారని ఇవే కాకుండా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సబ్సిడీ రుణాలను సైతం అందజే స్తున్నాయని వీటిపై చాలామందికి అవగాహన లేదన్నారు మహిళల్లో అవగాహన కల్పించేందుకే తాను మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. మహిళ లందరూ సబ్సిడీ రుణాల గురించి తెలిసి తెలుసుకుని వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదిగి కుటుంబానికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. చంద్రగిరి నియోజకవర్గంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మహిళలకు స్వయం ఉపాధి కింద ఉచిత టైలరింగ్, స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఉద్యోగాలు, మరెన్నో గొప్ప అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దామల చెరువు పంచాయతీలో సుమారు 3 కోటి 50 లక్షల 85 వేల రూపాయితో అభివృద్ధి పనులు చేసినట్లు గుర్తు చేశారు. స్వయం ఉపాధి అవకాశాలు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వంలో భాగంగా "నెట్ వర్క్ ఆన్ లైన్ డిజిటల్ కామర్స్" ద్వారా తిను బండారాలను ఆన్ లైన్ ద్వారా విక్రయాలు చేస్తున్న దామల చెరువు పంచాయతీకి చెందిన భువనేశ్వరిని సుధారెడ్డి అభినందించారు. కార్యక్రమంలో జడ్పిటిసి పద్మజా రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ నాగరాజ నాయుడు నాయకులు, కోటీశ్వరుడు చిన్నప్ప నాయుడు రఘునాథ నాయుడు లతీఫ్, మహిళలు, పాల్గొన్నారు.

అడవికి నిప్పు.. మానవాళికి ముప్పు

విశాలాంధ్ర-గుడిపాల: చిత్తూరు డివిజన్ డిఎఫ్ఓ ఆదేశాను సారం, చిత్తూరు తూర్పు రేంజ్ రేంజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో అడవికి నిప్పు మానవాళికి ముప్పు, వన్యప్రాణుల సంరక్షణ వంటి అంశాల మీద జానపద గీతాలు ద్వారా మ్యాజిక్ షో ప్రదర్శన ద్వారా గ్రామం మరియు బొమ్మ సముద్రం గ్రామం ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎఫ్బి వోలు, మరియు ఏబీవోలు, హాజరు కావడం జరిగింది. చెట్ల యొక్క ఆవశ్యకత, చెట్లు ఉంటే క్షేమం లేకుంట క్షామం వంటి అంశాల గురించి కూడా చక్కగా నవ్య ఫోక్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ కళాకారులు ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజే యడం జరిగింది. ఈ గురువారం గుడిపాల మండలంలోని బొమ్మసముద్రం ఎస్సీ కాలనీ నందు అడవికి నిప్పు పెట్టడం వలన జరిగే నష్టాల గురించి అవేర్‌నెస్ కార్యక్రమము నిర్వహించారు. అడవికి నిప్పు పెట్టడం వల్ల ఏపీ ఫారెస్ట్ యాక్ట్ 1967 శిక్షార్హులని అవగాహన కల్పించారు.

అనారోగ్యంతో సెల్వం మృతి

విశాలాంధ్ర-పుత్తూరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటానని ఉమ్మడి జిల్లా క్రియా శీల కార్యదర్శి రాకేష్ కిరణ్ హామీ ఇచ్చారు. నారాయణ వనం మండలంలోని కీలగరం దళితవాడ గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ రవి అన్న అనారోగ్యంతో బాధపడుతూ సెల్వం వయస్సు 56 మృతి చెందడంతో ఉమ్మడి జిల్లా క్రియా శీల కార్యదర్శి టి రాకేష్ కిరణ్ మండల ఎంపీపీ దివాకర్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన భౌతికకానికి గజమాలవేసి నివాళు లర్పించారు ఆ కుటుంబాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా క్రియా శీల కార్యదర్శి టి.రాకేష్ కిరణ్ పార్టీ తరఫున ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంపీటీసీ రవి రాజా సర్పంచు మురలి మాజీ సర్పంచ్ పీజీ బాబు గోవిందస్వామి అశోక్ అయ్యప్ప మునికృష్ణ మునీంద్ర మునస్వామి దొరబాబు దేవా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలుర గురుకులంలో ఐదవ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశం నిమిత్తం ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు స్థానిక జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల ప్రధాన ఆచార్యులు సత్యనారా యణ పేర్కొన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతి ప్రవేశానికి నాలుగో తరగతి చదువుకుంటున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఐదవ తరగతి సంబంధించి పాఠశాలలో 80 సీట్లు ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు. అలాగే 6,7,8,9 తరగతులలో మిగిలిపోయిన సీట్లకు సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ఇందుకు బిసి, ఎస్సీ, ఎస్టి, ఓసి విద్యార్థులు అర్హులు అన్నారు.ఐదవ తరగతి ప్రవేశానికి సంబంధించి 2025 ఏప్రిల్ 27, మిగిలిపోయిన సీట్లకు ఏప్రిల్ 28న ప్రవేశ పరీక్షలు ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్షల ఆధారంగా సీట్లు భర్తీ అవుతుందన్నారు.దీనికి సంబంధించిన వెబ్సైట్లో విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాల కోసం 9440401877 మొబైల్ నెంబర్ను సంప్రదించాలన్నారు.

పని ఒత్తిడితో సతమతమౌతున్నాం..

పంచాయతీ కార్యదర్శుల ఆవేదన

విశాలాంధ్ర-వి. కోట: పంచాయతీ రాజ్ ఉద్యోగులు గా పంచాయతీ రాజ్ పరిధిలోని సుమారు ముప్పై రకాల పనుల పర్యవేక్షణ కే సమయం చాలడంలేదు. దీనికి తోడు సచివాలయ సిబ్బందితో కలసి మరో ఇరవై రకాల సర్వేలు పంచాయతీ కార్యదర్శులతో చేయించడం తో పని ఒత్తిడి పెరిగి సతమతమౌతున్నామని పంచాయతీ కార్యదర్శులకు పని భారం తగ్గించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఎంపీడీఓ ఎం.ఈశ్వరన్నకు వినతిపత్రం అందజేశారు. గురువారం మండల పంచాయతీ కార్యదర్శుల నూతన సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖలోని పనులతో పాటు పారిశుధ్యం పనులపై సిబ్బంది పర్యవేక్షణ లాంటి పనులకే సమయం సరిపోవడం లేదని దీనికి తోడు సచివాలయ సిబ్బంది తో కలసి సర్వేలలో పాల్గొనడం అదనపు భారం కావడం ఒకటైతో మరో వైపు వీడియో కాన్ఫరెన్స్, టెలీ కాన్ఫరెన్స్, వ్యక్తిగత కాన్ఫరెన్స్ లంటూ నిద్రాహారు మాని అనారోగ్యం పాలౌతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ.. పని భారం తగ్గించాలని వినతి పత్రంలో కోరారు.

ఉత్తమ పౌరులుగా ఎదగాలి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: విద్యార్థుల క్రమశిక్షణ ఉత్తమ పౌరులకు ఎదగాలని ప్రధానోపాధ్యాయులు కె. రమణయ్య తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురు వారం విద్యార్థులకు స్కౌట్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ విద్యార్థులు క్రమశిక్షణతో మరియు విలువలను పెంపొందించడం కోసం ప్రతి పాఠశాలలో స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించారు. స్కౌట్ మరియు గైడ్ ఉత్తమ శిక్షణ పొంది ఉత్తమ పౌరులుగా తయారు కావాలని కోరారు. విద్యార్థులు మంచి విలువలు కలిగి ఉన్నప్పుడే విద్యకు సార్థకత చేరుతుందని తద్వారా మంచి సమాజం ఏర్పడుతుందని వెల్లడించారు ప్రభుత్వ ఆశయాలు కనుగొనగ విద్యార్థులు చక్కటి శిక్షణ పొందాలని కోరారు.అందులో భాగంగా మొదటి విడతలో పీఎం శ్రీ పాఠశాలకు స్కౌట్స్ అండ్ గైడ్ నిర్వహించుటకు కొరకు, 50వేల రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు.ఈ నిధుల నుంచి 30 వేల రూపాయలను స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిఫామ్ ను కొనుగోలు చేసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రత్యేక సమావేశంలో విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామును అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ విజయ్ కుమార్, గైడ్ కెప్టెన్ కే జయశ్రీ, ఉపాధ్యాయులు కిషోర్ కుమార్, సురేష్ బాబు, జహంగీర్ తదితరులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

సుగుటూరు గంగ జాతరను పకడ్బందీగా నిర్వహిద్దాం

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని నగిరి వీధిలో వెలిసి ఉండు సుగుటూరు గంగమ్మ జాతర ప్రతి ఏటా అంగరంగ వైభవంగా జరిగే విషయం ప్రజలందరికీ సుపరిచితమే అందులో భాగంగా ఈ సంవత్సరం ఈనెల 25, 26 జరుగు సుగుటూరుగంగమ్మ జాతరను పగడబందిగా నిర్వహించడం కొరకు పట్టణ ఎస్సై లోకేష్ మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో అలాగే పట్టణంలోని అన్ని వర్గాల ప్రతినిధులతో సమావేశం కావడం జరిగింది ఈ సందర్భంగా కమిషనర్ ఎస్సై మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వర్గాల వారు జాతర విజయవంతం కావడం కొరకు సహకరించాలని కోరారు పట్టణంలో ఎలాంటి గొడవలు జరగకుండా ప్రజలంతా సహకరించాలని కోరుతున్నామన్నారు ముఖ్యంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా వచ్చిన భక్తులందరూ అమ్మవారిని దర్శించుకునే విధంగా అన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామన్నారు భక్తులకు ఆరోగ్య సమస్యలు ఎదురైనా వైద్య సేవలు నిర్వహించే విధంగా ప్రత్యేక వైద్య బృందం ఏర్పాటు చేస్తున్నామన్నారు పారిశుద్ధ కార్మికులు ఎప్పటికప్పుడు పట్టణాన్ని శు భ్రపరుచుతూ ప్రత్యేక పారిశుద్ధ పనులు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేనిది: లయన్ షేక్ రియాజ్ అహ్మద్

విశాలాంధ్ర-గూడూరు: రంజాన్ పండుగను పురస్కరించుకొని వంద మంది నిరుపేద మహిళలకు గురువారం దర్గా వీధిలోని తమ నివాసం నందు లయన్ షేక్ రియాజ్ అహ్మద్ తల్లిదండ్రులు షేక్ వజీర్ అహ్మద్,ఖాదర్ బీబి జ్ఞాపకార్థం నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా నిరుపేద ముస్లిం మహిళలకు వందమందికి కాటన్ చీరలు జాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో దానధర్మాలను చేయాలని జకాత్ ఫిత్రాలను నిరుపేదలకు అందించాలని ఇది ఇస్లాం సారాంశం అని అన్నారు. శాంతి ప్రేమ కరుణ కలిగి ఉండాలని ఈ పవిత్ర రంజాన్ మాసంలో ఎంతో నిష్ఠగా 30 దినములు ఉపవాస దీక్షలను ఉంటారని దానితోపాటు నిరుపేదలకు సాయం చేయడము ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. తమ తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేనిదని కావున ప్రతి సంవత్స రము వారి జ్ఞాపకార్థం నిరుపేదలకు దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ షేక్ రియాజ్ అహ్మద్, దర్గా వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ మొహమ్మద్ మగ్దూమ్ మొహిద్దీన్, షేక్ ఇలియాజ్ అహ్మద్, షేక్ హఫీజ్ అహ్మద్, షేక్ నూర్ అహ్మద్, మనవడు షేక్ మొహమ్మద్ హుస్సేన్,షేక్ కాలేషా, షేక్ చాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

హలో మాల చలో తిరుపతి

విశాలాంధ్ర-పూతలపట్టు: కుల వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా రాయలసీమ మాలలు ఒకటై ఐకమత్యంతో పూతలపట్టు మండల మాలల అందరూ కలిసి సింహం వలె గర్జిస్తూ మాల సభకు ఆదివారం 23వ తేదీకు మధ్యాహ్నం మూడు గంటలకు జరుగు మాల గర్జనకు తిరుపతి లోని మునిసిపల్ హై స్కూల్ గ్రౌండ్ నందు జరుగు సభకు చేరుకుని మాలల సత్తా ఏమిటో నిరూపిద్దాం పార్టీలకు అతీతంగా ప్రతి మాల మారుమూల గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని పూతలపట్టు మండల మాల మహానాడు నాయకులు ఏ జైపాల్ పి.జీవరత్నం ఎం రాజేంద్ర పి మురుగేష్ ఎంఎస్ మనీ కే రాజేంద్ర ఏ బాలాజీ రామమూర్తి తదితరులు కోరారు.

భక్తుల మధ్య ఘర్షణ.. ఒకరికి గాయాలు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: పవిత్ర పుణ్యక్షేత్రం అయిన తిరుమలలో భక్తుల మధ్య ఘర్షణ జరిగింది కూర్చునే విషయంలో గొడవ జరిగినట్లు తెలుస్తుంది తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుంచి కొంతమంది భక్తులు తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చారు. అయితే కూర్చునే విషయంలో వీరి మధ్య గొడవ జరిగినట్లు తెలిసింది. వాగ్వాదం కాస్త పరస్పరం కొట్టుకునే వరకు వెళ్ళింది. ఈ ఘటనలో ఓ వ్యక్తి గాజు సీసాతో దాడి చేయడంతో మరో భక్తుడి తలకు గాయాలయ్యాయి. దీంతో వెంటనే అతన్ని తిరుమలలోని అశ్విని ఆసుపత్రికి తరలించారు. అయితే తమ పిల్లల్ని బలవంతంగా నెట్టేసారని ఇదేమిటని ప్రశ్నిస్తే గొడవకు దిగారని దాడి చేసిన భక్తుడు చెప్పున్నారు. అయితే ప్రత్యక్ష సాక్షులుమాత్రం లగేజీ పెట్టుకునే విషయంలో గొడవ జరిగినట్లు చెప్పున్నారు. మరోవైపు ఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే టిటిడి సిబ్బంది పోలీసులు అక్కడికి చేరుకున్నారు. గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం అశ్విని ఆస్పత్రికి తరలించారు. దాడి చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అయితే ఈ ఘటనతో అక్కడున్న భక్తుల ఆందోళనకు గురయ్యారు. ప్రశాంత వాతావరణం ఉన్న తిరుమలలో ఈ తరహా ఘటనలు ఏమిటని మండిపడుతున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పౌష్టికాహారంతోనే విద్యార్థులు ఆరోగ్యం

యువతేజం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కరీముల్లా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పౌష్టికాహారంతోనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని యువతేజం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కరీముల్లా అన్నారు. ఏర్పేడు మండలం పోతుమానుగుంట, పోతుమానుగుంట ఎస్టి కాలనీలోని నిరుపేదలైన పేద విద్యార్థులకు యువతేజం ట్రస్ట్ వారిచే పౌష్టికాహారం కిట్లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువతేజ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కరిముల్లా మాట్లాడుతూ ది శందాసాని ఫౌండేషన్ హాంకాంగ్ వారి ఆర్థిక సహాయంతో పేద పిల్లలకు చదువుతోపాటు ఆరోగ్యం ఉంటేనే రాణిస్తారని, 30 మంది పేద విద్యార్థులను గుర్తించి వారికి పౌష్టిక ఆహారం కిట్లు పంపిణీ చేశారు. ఈ కిట్ లో ఎండు ఖర్జూర,ఎండు ద్రాక్ష,రాగి పిండి, శనిగుంట, బూరుగుంట్లు, రాగి బిస్కెట్స్, బిస్కెట్స్, బిస్కెట్స్ విత్ కాజు, నువ్వులుంటా, టాటాగ్లుకోన్, ఆపిల్స్,దానిమ్మ, అరటి పండ్లు, అందించారు. కౌశిక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకుంటే కిషోర్ బాలికలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. తమ పిల్లలకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేసినందుకు దాతలకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ ప్రజాప్రతి ట్రస్ట్ కోఆర్డినేటర్ శ్రీ లక్ష్మీనరసింహ చారిటేబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు శైలజ, పద్మజా, యువతేజం ట్రస్ట్ అధ్యక్షులు సంపత్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జోగేంద్ర, సోషల్ మీడియా ఇంచార్జ్ మహేష్ కృష్ణ, వాలంటరీలు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ పండుగ

విశాలాంధ్ర-తిరుపతి రూరల్ : రాష్ట్రీయ సేవా సమితి (రాస్) మహిళా పొదుపు సంఘాల గౌరవార్థం రాష్ట్రీయ సేవాసమితి ప్రధాన కార్యాలయంలో ముందస్తు రంజాన్ వేడుకలు(ఇఫ్తార్ విందు)అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్ ఉమాపతి మాట్లాడుతూ భక్తిశ్రద్ధలకు ఉపవాస దీక్షకు ప్రతీక రంజాన్ పండుగ అని తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటికి పరిమితంగా కాకుండా ప్రతి మహిళ స్వశక్తితో ఎదిగి కుటుంబ ఆర్థిక అభివృద్ధికి సహకరించి ఆడ మగ అనే తేడా లేకుండా పిల్లల్ని బాగా చదివించి సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. కెనరా బ్యాంకు ఆఫీసర్ రియాజ్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా రాస్ అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు.ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో పండగ విశిష్టతను రాస్ మహిళా పొదుపు సంఘాలలో సోదరీమణులందరినీ ఆహ్వానించి వారికి రంజాన్ మాసం యొక్క విశిష్టత రంజాన్ మాసంలో ఉండేటువంటి కఠోర నియమ నిబంధనలు దానివల్ల కలిగేటువంటి ప్రయోజనాలను వివరించారు. మహిళా పొదుపు సంఘాల సంచాలకులు వి.నాగరాజు మాట్లాడుతూ సంఘ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తో పాటు వారందరికీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా తమ సంస్థ వారి మతాలకు అనుగుణంగా వివిధ నెలల్లో సామూహికంగా సేవా కార్యక్రమాలు నిర్వహించి వారిలో అవగాహన కల్పించడం, చైతన్యాన్ని పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. పొదుపు అప్పులకే పరిమితం కాకుండా వారికి చేతివృత్తుల నందు శిక్షణ ఇచ్చి కుటుంబంలో ఆర్థిక అభివృద్ధిని సాధించడానికి ఎంతగానో కృషి చేస్తున్నామని తెలియజేశారు. హజరత్ మౌలానా మునవర్ వారి ప్రార్థనతో 6:35 నిమిషాలకు ఆహార నియమాలు పాటించి ఇఫ్తారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 150 మంది సంఘ సభ్యులు పాల్గొన్నారు. రాస్ సిబ్బంది వాణి, కరుణాకర్, బాలాజీ, సత్యనారాయణ చౌదరి, నాగరాజు, రామాంజులు, మునిరాజ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

సస్యరక్షణ మందుల వినియోగంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-పలమనేరు: రూరల్ మండలం కుర్మాయి గ్రామంలో షెడ్యూల్ కులాల రైతులకు శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల అధ్యాపక బృందం సస్యరక్షణ మందు వినియోగం మరియు సంరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా డాక్టర్ ప్రదీప్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ పురుగుమందులను వినియోగించే విధానంలో మెలకువలను రైతులకు క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా పంటలకు మందులు పిచికారి చేసేటప్పుడు రైతులు మాస్క్, సంరక్షణ దుస్తులు, చేతి తొడుగులు, మరియు అద్దాలను తప్పనిసరిగా వాడాలన్నారు. డాక్టర్ కార్తీక్ రెడ్డి ఉద్యాన విభాగం అధిపతి వ్యవసాయ కళాశాల సిబ్బంది మాట్లాడుతూ పురుగు మందులు అవశేషాల వలన రైతులకు ఆరోగ్యం క్షీణిస్తుందని పురుగుమందులను ఏ విధంగా సురక్షితముగా ఉంచి స్ప్రేయర్‌ను వినియోగించే పద్ధతులను వివరంగా తెలియజేశారు. ఈ అవగాహన సదస్సులో రైతులు పాల్గొన్నారు అని తెలిపారు. ఈ సందర్భంగా 30 మంది రైతులకు మందులు స్ప్రే చేసేటప్పుడు వాడే మాస్క్, కళ్ళజోడు, చేతి తొడుగులు కిట్లను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి పలమనేర్ వ్యవసాయ అధికారి సంధ్య పాల్గొని మరికొన్ని వివరాలను రైతులకు తెలియజేశారన్నారు.

శ్రీవాణికి అంగన్వాడీలు శ్రద్ధాంజలి

విశాలాంధ్ర-పలమనేరు: బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందిన అంగన్వాడీ టీచర్ శ్రీవాణి కి పలమనేర్ అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు, మినీ వర్కర్లు గురువారం పట్టణంలోని మానవ హక్కుల కార్యాలయము నందు మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మృతురాలి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్ సరస్వతి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి సమస్యలను పరిష్కరిస్తే సమ్మెలు, ధర్నాలు చేసేవారు కాదు కదా అని నిలదీశారు. అంగన్వాడిల న్యాయమైన సమస్యలు పరిష్కారానికి వెళ్లి ప్రాణాలు అర్పిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినంత చలనం లేకపోవడం దారుణమన్నారు. అంగన్వాడి వర్కర్ చిలకమ్మా సరస్వతి, చంద్రకళ, రత్నమ్మ మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలపై పోరాడి ప్రాణాలర్పించిన శ్రీవాణి కి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకొని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం అంగన్వాడీల పని భారం విపరీతంగా మోపిందన్నారు. దానివలన అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. మరోపక్క అధికారుల ఒత్తిడితో పనిచేస్తూ మానసిక క్షోభకు గురవుతున్నారు. ఇది ఎలా ఉన్నప్పటికీ యూనియన్ నాయకులు ధర్నాలకు రావాలని ఒత్తిడి చేయడం, అధికారుల లాగా భయభ్రాంతులకు గురి చేయడంతో అనారోగ్యంగా ఉన్నవాళ్లు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కార్మిక సంఘాలు ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆదుకుంటాయని ఆశించాం కానీ ఏ విధమైన స్పందన రాలేదు. లక్ష మంది సభ్యులు సభ్యత్వం, సంఘాలకు ఫండ్ రూపంలో చెల్లించిన ఆర్థిక నిధులు లక్షల్లో ఎఫ్డీలు ఉన్నాయని ఇలాంటి సందర్భంలో ఆయా యూనియన్లు ముందుకు వచ్చి ఆలాంటి కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ, శ్రీదేవి, రత్నమ్మ సుమతి, సరస్వతి, రుక్మిణి వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో మతవిద్వేషానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

విశాలాంధ్ర-తిరుపతి: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పిడిఎస్ఓ) ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి సభ ఎస్వీ యూనివర్సిటీలోని ఎస్.వి. ఆర్ట్స్ ఆడిటోరియం నందు పిడిఎస్ఓ జిల్లా కార్యదర్శి ఆర్.ఆషా అధ్యక్షతన జరిగింది.ఈ సభలో పిడిఎస్ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్ మాట్లాడుతూ షహీద్ భగత్‌సింగ్ అతి చిన్నవయస్సులోనే బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, ప్రపంచ లోని సామ్రాజ్యవాదం సమూలంగా అంతం కావాలని, భారతదేశానికి సంపూర్ణ స్వరాజ్యం కావాలని పోరాడాడ న్నారు. అంతేకాక మత కలహాలు అంతం అవ్వాలని, మతాచారాల పేరిట సాగుతున్న మూఢ విశ్వాసాలు తొలగిపోవాలని, నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ రద్దు కావాలని కోరుకున్నాడని, స్వాతంత్ర్యం అంటే జెండా మారడం కాదని, ప్రజలపై జరిగే అన్ని రకాల దోపిడీ అంతం కావడం అని ఆనాడే దేశ ప్రజలకు భగత్ సింగ్ స్పష్టం చేశాడన్నారు. కానీ నేడు మన పాలకులు విద్యా, వైద్యం మొదలుకొని అన్ని ప్రభుత్వ రంగాలను, సంస్థలను ప్రైవేటీకరిస్తూ కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతు న్నారన్నారు. విద్యా సంస్కరణల పేరుతో, నూతన విద్యా విధానాల పేరుతో విద్యా రంగంలోకి ప్రైవేటీకరణను ప్రవేశపెట్టారని, జాతీయ విద్యా విధానం - 2020 పేరుతో కేంద్ర ప్రభుత్వం విద్యారంగంపై సాగిస్తున్న దాడి పేద, మధ్యతరగతి విద్యార్థుల్ని డ్రాపౌట్లుగా మిగల్చడానికి మాత్రమే తోడ్పడుతుందనీ, పాఠ్యాంశాల్లోకి కాషాయి కరణను, మూఢ విశ్వాసాలను, చరిత్ర వక్రీకరిస్తున్నారని ఆరోపించారు. "విద్యార్థులు తప్పకుండా చదువుకోవాలి. చదువుతోపాటు సమాజంలోని సమస్యలపై పోరాడాలి, లేదంటే వారికి మనుగడ ఉండదు" అని అన్న భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి విద్యార్థులు విద్యా ప్రైవేటీకరణకు, కాషాయీకరణకు వ్యతిరేకంగా, మత విద్వేషానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఎస్.వి.యూనివర్సిటీ ప్రొఫెసర్ డి.గోవిందులు మాట్లాడుతూ అయోధ్య రామ మందిరం వివాదం, ఆర్టికల్ 370 రద్దు, పౌరసత్వ చట్టాలు తీసుకువస్తూ పాలకులు పెంచి పోషిస్తున్న మత దురహంకార ప్రవాహంలో నేటి యువత కొట్టుకు పోతోందన్నారు. హిందువుల ఓటు బ్యాంకు కోసం మతపరమైన అంశాలను పాలకుల ఉద్దేశ్యపూర్వకంగా లేవనెత్తుతున్నారని, సోషల్ మీడియా మాధ్యమాలను మత విద్వేష ప్రచారానికి వేదికగా వాడుతు న్నారనీ, గో రక్షణ పేరుతో దళితులపై, ముస్లింలపై అమానుషంగా దాడులకు సైతం పాల్పడుతున్నారన్నారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న రచయితలు, ప్రజాతంత్ర వాదులు, సామాజిక కార్యకర్త లపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని, తిరుపతి బుక్ ఫెయిర్లో బుక్ హౌస్ మీద దాడి చేశారని, హైదరాబాద్ బుక్ ఫెయిర్లో కూడా ఇలాంటి దాడే జరిగిందని,ఈ విధంగా మతం పేరుతోనో, దేవుడు పేరుతోనో దాడులు, మత విద్వేషాలకు పాల్పడటం వంటి చర్యలు, ఘటనలు కో కొల్లలుగా ఉన్నాయన్నారు. " ఏ జాతి వారైనా, ఏ కులం వారైనా, ఏ జాతీయతకి చెందిన వారైనా, ఏ దేశం వారైనా ప్రపంచంలోని పేద ప్రజల హక్కులన్నీ ఒక్కటే. మతం, రంగు, కులం, జాతీయత, దేశం అనే తేడాలను చెరిపెయ్యాలి. ఈ మార్పు యువతలో వస్తే ఈ దేశ భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుంది" అన్న భగత్సింగ్ స్ఫూర్తిని విద్యార్థులు, యువకులు అందిపుచ్చుకోవాలని, ఆ స్ఫూర్తితో మతోన్మా దాన్ని పెంచిపోషిస్తున్న పాలకుల విధానాలకు, సామ్రాజ్యవాద దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. పిడిఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ భాస్కర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, మన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని యువతను నమ్మించి అధికారంలోకి వచ్చారని, కానీ ఇప్పటివరకు దేశంలో 5 లక్షలకి మించి ఉద్యోగాలు భర్తీ చేయలేదని, రాష్ట్రంలో అయితే నోటిఫికేషన్ల విడుదల తప్ప పోస్టులు భర్తీ చేయడం జరగడం లేదన్నా రు. అంతేకాక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి, సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలకు కావాల్సిన కారుచౌక కూలీలు దొరికే మార్కెట్టుగా భారతదేశాన్ని మార్చారన్నారు. పాలకులు అనుసరిస్తున్న ఈ విధానాలను ప్రశ్నించకుండా ఉండడానికి మద్యం, మత్తుపదా ర్థాలు, అశ్లీల సినిమాలు, వీడియోలు వంటి విష సంస్కృతి మత్తులో యువతను ముంచుతున్నారన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల పోరాట స్ఫూర్తితో దేశంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, విష సంస్కృతికి వ్యతిరేకంగా యువత పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులను అటవీ అధికారులు ఇబ్బందులు పెట్టడంపై అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావన

విశాలాంధ్ర-సత్యవేడు: ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో నియోజకవర్గం లోని వివిధ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తమ గళం విప్పుతో ప్రస్తావిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనూ రెవెన్యూ, ఫారెస్ట్ మధ్య తలెత్తిన భూవివాదాలను ప్రస్తావించారు. గతంలో రెవెన్యూ శాఖ నుంచి పట్టాలు పొంది సాగు చేసుకుంటు న్నున్న భూములు సంబంధించి రైతులను ఫారెస్ట్ అధికారులు ఇబ్బందులు పెడుతున్నట్టు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సభాధ్యక్షులకు తెలియజేశారు. కేవిబి పురం మండలం కలత్తూరు, వేములపాడు, వగత్తూరు వంటి ప్రాంతాల్లో పట్టాలు పొంది సాగు చేసుకుంటున్న భూములు తమదేనంటూ ఫారెస్ట్ అధికారులు సంబంధిత రైతులపై అక్రమ కేసులు బనాయిస్తూ వేధింపులకు గురి చేస్తున్నట్టు ప్రస్తావించారు. ఇందుకు సంబంధించి ఇటు రెవెన్యూ, అటు ఫారెస్ట్ మంత్రులు ఇరువురు కూర్చొని సమస్యను పరిష్కరించి రైతులను ఆదుకోవాలని అన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఫారెస్ట్ కన్జర్వేటర్ దృష్టికి తీసుకెళ్లానన్నారు. శ్రీసిటీ వెళ్లేందుకు రోడ్డు నిర్మాణానికి ఆరు లక్ష రూపాయలు మంజూరు చేయించాను అన్నారు. దీనివల్ల హీరో, అపోలో పరిశ్రమలకు రోడ్డు సౌకర్యం ఏర్పడిందన్నారు. వచ్చే నెల నిర్వహించనున్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వ తరఫున అధికారికంగా నిర్వహించాలని ఎమ్మెల్యే ఆదిమూలం ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం వరుసగా జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పలు సమస్యలపై తమ వానిని వినిపిస్తున్నారు.

అనుబంధ కళాశాలల్లో వీసీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కేకేసి విద్యా సంస్థ కళాశాల లను వర్సిటీ ఉప కులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ విద్యాసంస్థ పరిధిలో ఎంబీఏ, లా, బిఈడి కళాశాలలో ఎస్వీయా యూనివర్సిటీకి అనుబంధంగా నిర్వహిస్తున్నారు. అదే సమయంలో హెూమియోపతి, ఫిజియో థెరపీ, నర్సింగ్ కళాశాలలను కూడా అదే సమదాయంలో నిర్వహించడంతనిఖీలలో వెలుగు చూసింది. బిఈడి, ఎంబిఎ కళాశాలకు ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు ఎవరు లేకపోవడం, బీఈడీ కళాశాల నందు నర్సింగ్ కళాశాలను నిర్వహించడం తనిఖీలలో బయటపడింది. దీనిపై ఉపకులపతి స్పందిస్తూ కోర్సులనూ ఎందుకు రద్దు చేయకూడదో తాకీదులు ఇవ్వాలని క్రింది అధికారులను ఆదేశించారు.

అసెంబ్లీ కమిటీ ఆన్ పిటిషన్సలో సభ్యులుగా చిత్తూరు ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చిత్తూరు: ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ ఆన్ పిటిషన్సలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో వివిధ కమిటీలను ఏర్పాటు చేస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమరాజు చైర్మన్ గా కమిటీ ఆన్ పిటిషన్స్ ఏర్పాటు చేశారు. ఇందులో సభ్యులుగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తో పాటు మరో ఐదుగురు సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, స్పీకర్, శాసనసభ్యులకు అందిన ఫిర్యాదులపై జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారు. 2025-26 సంవత్సరానికి కమిటీని ఎంపిక చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

శ్రీ విద్యా డిగ్రీ కళాశాలలో ఎంఆర్ఎఫ్ జాబ్ డ్రైవ్

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మున్సిపాలిటీ,గోవిందపాలెం లోని శ్రీ విద్యా డిగ్రీ కళాశాలలో తిరుత్తణి దగ్గర గల ఎంఆర్ఎఫ్ టైర్ల తయారీ కంపెనీలో ఏదేని డిగ్రీ, డిప్లమో మరియు ఇంజనీరింగ్ పూర్తయిన మగవారికి ఉద్యోగాలకు 22వ తేదీ శనివారం జాబ్ డ్రైవ్ నిర్వహించబడుతుందని, నెలకు 20వేల రూపాయల జీతంతో పాటు అకామిడేషన్, యూనిఫామ్ ఇన్సూరెన్స్ మరియు ఇతర అలవెన్సెస్ కంపెనీ అందిస్తుందని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువకులు ఉపయోగించుకోగలరని శ్రీవిద్య కళాశాల చైర్మన్ డాక్టర్ జి.ఉమామహేశ్వర్ తెలియజేశారు. వివరాలకు... వెంకటరమణ సీనియర్ హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ సెల్: 9442116931,మరియు కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.శశి కుమార్ సెల్:9966000801 సంప్రదించగలరని తెలిపారు.

చిన్నారుల శారీరక, మానసిక సామర్థ్యాలను పెంపొందించాలి

విశాలాంధ్ర-కార్వేటినగరం: చిన్నారులలో శారీరక, మానసిక సామర్థ్యాలను పెంపొందించేలా అంగన్వాడీ కార్యకర్తలు చూడాలని ఐసీడీఎస్ సూపర్వైజర్లు శామిని, ఇందిరా అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు పోషన్ బీ- బడాయి బీ అనే అంశంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు మాట్లాడుతూ పిల్లల ఎదుగుల బట్టి పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందించి వారి ఆరోగ్యం, ఎదుగుదల సమపాళ్లలో ఉండేలా చూడాలని సూచించారు. అంగన్. వాడీ సిబ్బంది ప్రతి ఒక్కరూ చిన్నారుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక చొరవ చూపించాలన్నారు. అలాగే వారానికి ఒక్కసారి పిల్లల బరువును నమోదు చేయాలని, అలాగే వారి సామర్ధ్యాలను గుర్తించి వారికి కావాల్సిన సౌకర్యాలను చూడాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర-తిరుపతి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి, తిరుమల పర్యటన సందర్భంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేసిన ఏర్పాట్లను కమిషనర్ ఎన్.మౌర్య గురువారం పరిశీలించారు. మామిడికాయల మండి నుండి అలిపిరి వరకు పారిశుద్ధ్య పనులను, బారికేడ్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి తిరుపతి, తిరుమల పర్యటన సందర్భంగా ఎలాంటి చిన్న పొరపాట్లుకు తావులేకుండా ఆయా విభగాల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. గురువారం రాత్రి 9.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి రోడ్డు మార్గాన తిరుమలకు వెళ్తారని ఆయా మార్గాల్లో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. రోడ్లపైన గుంతలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లు వంటి వాలి పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం తిరుగు ప్రయాణం అవుతారని, అప్పటి వరకు వారి వారికి కేటాయించిన విధులు చిత్తశుద్ధితో నిర్వహించాలని అధికారులకు సూచించారు. కమిషనర్ సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి బాలాజి, డి.ఈ.లు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

యంబియు అధ్యాపకునికి డాక్టరేటు ప్రదానం

విశాలాంధ్ర-చంద్రగిరి: యంబియులో డేటా సైన్స్ విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న పి.భాష డాక్టరేటు పట్టాను పొందాడు. భాష గత 18 సంవత్సరాలుగా యం.బి.యు అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడు. ఈయన గుంటూరు లోని కె.యల్. యూనివర్సిటీలో 2017 వసంవత్సరంలో పరిశోధకుడిగా చేరాడు. ఎ హైబ్రిడ్ వాకింగ్ అసిస్టెంట్ సిస్టమ్ ఫర్ విజువలీ ఇంపైర్డ్ పీపుల్ త్రూ సెన్సార్ అండ్ ఐటి టెక్నాలజీస్ అనే అంశంపై పరిశోధన చేసి పిహెచ్డి అవార్డును అందుకున్నాడు. ముఖ్య విశేషం ఏమిటంటే శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాలలో చదివి ఇక్కడే అధ్యాపకుడుగా ప్రస్థానం ప్రారంభించి డాక్టరేటు పట్టాను కూడా సాధించాడు. భాషా ను యంబియు ఛాన్సలర్ డాక్టర్ మోహన్ బాబు, ప్రొ. ఛాన్సలర్ మంచు విష్ణు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు వినయ్ మహేశ్వరి, ప్రొ. వోస్ట్ డాక్టర్ నాగరాజ రామరావ్, వైస్ ఛాన్సలర్ ప్రొ.కరుణాకరన్ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సారధి, డైరెక్టరు (ఫైనాన్స్ - అడ్మినిస్ట్రేషన్) బి. రవిశేఖరులు అభినందించారు.

27 నుండి ఏప్రిల్ 4 వరకు శ్రీకోదండ రామస్వామివారి బ్రహ్మోత్సవాలు

- మార్చి 25న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

- మార్చి 26న అంకురార్పణ

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 27 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఇందులో భాగంగా ఆలయంలో మార్చి 25న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, మార్చి 26న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారు. వాహన సేవలు ప్రతిరోజు ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 8:30 గంటల వరకు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :తేదీ 27-03-2025 ఉదయం - ధ్వజారోహణం (ఉదయం 9.15 నుండి 9.30 గంటల వరకు) రాత్రి - పెద్దశేష వాహనం 28-03-2025ఉదయం - చిన్నశేష వాహనంరాత్రి - హంస వాహనం29-03-2025ఉదయం - సింహ వాహనం రాత్రి - ముత్యపుపందిరి వాహనం.30-03-2025ఉదయం - కల్పవృక్ష వాహనం రాత్రి - సర్వభూపాల వాహనం31-03-2025 ఉదయం - పల్లకీ ఉత్సవం రాత్రి - గరుడ వాహనం 01-04-2025 ఉదయం - హనుమంత వాహనం రాత్రి - గజ వాహనం 02-04-2025 ఉదయం - సూర్యప్రభ వాహనం రాత్రి - చంద్రప్రభ వాహనం03-04-2025 ఉదయం - రథోత్సవం రాత్రి - అశ్వవాహనం 04-04-2025 ఉదయం - చక్రస్నానం రాత్రి - ధ్వజావరోహణం జరగనున్నాయి.

పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎల్.భాస్కర్ ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎల్.భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. న్యాయవాద వృత్తిలో 26 సంవత్సరాలుగా రాణిస్తున్న ఎల్ భాస్కర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక కావడం పట్ల ఆప్తులు, శ్రేయోభిలాషులు, మిత్రులు అభినందనలు తెలియజేశారు. ఏజీపీగా నాలుగు సంవత్సరాలు సేవలందించి, నోటరీగా సేవలందిస్తున్న భాస్కర్. విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్నారు. 1992, 93 సంవత్సరాలలో డిగ్రీ కాలేజ్ చైర్మన్గా ఎన్నుకోబడ్డారు. టిడిపి లీగల్ సెల్ చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధిగా, వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా, అటు న్యాయవాద వృత్తిలోనూ ఇటు సేవా రంగంలో విశేష సేవలు చేశారు. గురువారం బార్ అసోసియేషన్ ఎన్నికలలో, ఏకగ్రీవంగా ఎల్ భాస్కర్ ఎన్నిక కావడం పట్ల తోటి న్యాయవాదులు శ్రేయోభిలాషులు అభినందనలతో ముంచెత్తారు. పలమనేర్ బార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా కే.లక్ష్మీపతి అధ్యక్షుడిగా ఎల్ భాస్కర్, వైస్ ప్రెసిడెంట్గా వి.చంద్రశేఖర్, షరీఫ్.జనరల్ సెక్రెటరీగా బి.బర్కత్, జాయింట్ సెక్రెటరీగా జి ఆర్ రవి ట్రెజరర్ గా ఫామిద్ భాష, లైబ్రేరియన్ గా ఇబ్రహీం, లేడీ రిప్రజెంటేటివ్ గా మహేశ్వరి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీగా రంజిత్ షా ను ఎన్నుకోవడం జరిగిందని ఈ సందర్భంగా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మరియు జూనియర్ మహిళ న్యాయవాదులు పాల్గొన్నారు.

మార్కెట్లు, దుకాణాలు వేలం రద్దు

కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 21 వ తేదీ నిర్వహించాల్సిన వేలం పాటను 22 వ తేదీ కి వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ ఎన్.మౌర్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్, రామచంద్ర గుంటకట్ట మార్కెట్, జంతువధశాల, గాంధీరోడ్డు, తిలక్ రోడ్డు, మాస్క రోడ్డు వగైరా స్థలములు భారతి బస్టాండ్ పార్కింగ్ స్థలములకు, జి.ఎన్ మరియు జి.ఎస్ మాడా స్ట్రీట్ నందు పార్కింగ్ స్థలము, వినాయక సాగర్ పార్కు, షాపింగ్ కాంప్లెక్స్ వెనుక నిర్మించిన గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులో "గేమ్ జోన్" పెట్టుకొనుటకు, వినాయక సాగర్ నందు షాపింగ్ కాంప్లెక్స్ రెండవ అంతస్తు హాలును, తిరుపతి నగరపాలక సంస్థకు చెందిన స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్, తిరుపతి వారు నూతనముగా నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ (ఇందిరా మైదానము) (గ్రౌండ్, మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తులకు ఈనెల 21వ తేదీ ఉదయం 11.00 గంటలకు సీల్డ్ టెండర్, బహిరంగ వేలం నిర్వహించ నిర్ణయించారు. 21వ తేదీ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుపతి పర్యటన సందర్భముగా 21వ తేదీ నిర్వహించవలసిన సీల్డ్ టెండర్ మరియు బహిరంగవేలము 22వ తేదీ ఉదయం 11 గంటలకు వాయిదా వేస్తున్నామని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.